క్లుప్తంగా

బహుజనుల సంఘ కార్యాలయం ఏర్పాటు



బహుజనుల నూతన కార్యాలయం ప్రారంభిస్తున్న కృష్ణమూర్తి, గంగరాజు

పుంగనూరు: రాష్ట్రంలో బహుజనుల హక్కుల సాధన కోసం కార్యాలయం ఏర్పాటు చేసినట్లు సంఘ అధ్యక్షుడు కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం పట్టణంలోని కొత్తపేటలో గంగరాజు ఆధ్వర్యంలో కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, బహుజనుల సమస్యలు పరిష్కరించుకునేందుకు కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నూతన సంఘాన్ని ఎన్నుకున్నారు. ప్రతినిధులుగా ప్రతిభా భారతి, చిట్టెమ్మ, చైత్ర, సుబ్బన్న, నాగరాజు, వెంకట్రామయ్య, మునిరామయ్య, గంగులప్పను ఎన్నుకున్నారు.

సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న పాస్టర్, క్రైస్తవులు

పుంగనూరు: పట్టణంలో నాగపాళెంలోని సీఎస్ఐ హట్టన్ మెమోరియల్ చర్చిలో బుధవారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ రాఖేష్ నిమ్రోద్ ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించి వాక్య సందేశమిచ్చారు. ప్రతి ఒక్కరూ కొన్ని తీర్మానాలు చేసుకుని వాటిని అనుసరించి నడచుకోవాలన్నారు. అలాగే కొత్త సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని, మన దేశం అన్నింటా పురోగమించాలని, అలాగే ప్రపంచ దేశాల్లో యుద్ధాలు, అస్థిరత, అశాంతి లేకుండా శాంతియుతంగా ఉండేలా చూడాలని ప్రార్థనలు చేశారు. అనంతరం పేదలకు వస్త్ర, అన్నదానం చేశారు.

కలెక్టర్‌ను కలిసిన తహసీల్దార్

రొంపిచెర్ల: చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్రకుమార్‌ను తహసీల్దార్ కిరణ్‌కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఆర్డీఓను కూడా కలిశారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ నాయక్, వీఆర్ఏల సంఘం నాయకులు లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాల పంపిణీ



వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఆలయ నిర్వాహకులు

పెద్దపంజాణి: మండలంలోని శివాడి, శంకర్రాయలపేట గ్రామ సమీపాన ఉన్న శ్రీ కాళికాదేవి దేవి ఆలయ నిర్వాహకులు సీతమ్మ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని బుధవారం 50 మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేసినట్లు అర్చకులు బసవరాజు తెలిపారు. ఆలయ నిర్మించినప్పటి నుంచి ప్రతి ఏటా ఈ వితరణ చేస్తున్నామని, అలాగే మరి కొందరు దాతల సహకారంతో శివాడి, శంకర్రాయలపేట పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సురేష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి

పలమనేరు: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని కనీసం ఓ మొక్కనైనా నాటి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని పలమనేరు ప్రకృతి నిర్వాహకులు మల్లిచెట్ల దేవేంద్ర కోరారు. పట్టణంలోని మదనపల్లె రోడ్డులో బుధవారం మొక్కలను నాటే కార్యక్రమానికి పూనుకున్నారు. ఈ ఏడాది 2వేల మొక్కలను నాటుతామన్నారు.

ఎటుచూసినా నూతనోత్సాహం

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- పర్యాటక ప్రాంతాల్లో సందడి చేసిన సందర్శకులు
- పలుచోట్ల కొత్త సంవత్సర సంబరాలు



గంగవరం: మలాలమ్మ ఆలయంలో అమ్మవారు



వీ.కోట: కృష్ణమ్మకొండపై వేణుగోపాలస్వామి



చాడేపల్లె: ప్రత్యేక పూజలందుకొన్న బోయకొండ గంగమ్మ



పలమనేరు: మొరం అంజనాద్రి ఆలయంలో కిటకిటలాడుతున్న భక్తులు, ప్రత్యేక అలంకరణలో స్వామి



పులిచెర్ల: ఆలయంలో చేస్తున్న పూజల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి

పలమనేరు: పలమనేరులో నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు యువత భారీగా బాణసంచా పేల్చి, కేక్‌లను కట్ చేసి సంబరాలు చేసింది. బుధవారం ఉదయం నుంచే పట్టణంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు చేశారు. ఇక మండలంలోని మొరం పంచాయతీ అంజనాద్రి పురంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడి భారీ ఆంజనేయస్వామి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేయడంతోపాటు ప్రసాదాలను అందజేశారు. ఇక మండలంలోని వైఎస్సార్ జలాశయం, మొర్ధన వాటర్‌పాల్స్, గంగనశిరస్సు పర్యాటక ప్రాంతాలకు సందర్శకులు ఎక్కువగా వెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ నియోజకవర్గ ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. వీరిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

గంగవరంలో..

గంగవరం: మండల వ్యాప్తంగా నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ పలు గ్రామాల్లో సంబరాలు నిర్వహించారు. కీలపట్ల కోనేటిరాయుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. పలమనేరు నియోజకవర్గం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు సైతం స్వామి వారిదర్శనార్థం తరలివచ్చారు. అలాగే మేలుమాయి క్రాస్‌లోని శ్రీ మలాలమ్మ ఆలయంలో అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడని, సదుంలో పుంగనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డిని మండల వైఎస్సార్‌సీపీ నాయకుల మర్యాదపూర్వకంగా కలిసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండలంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కోగిలేరు సమీపంలోని జలకంఠేశ్వరాలయం, బొమ్మరాజుపల్లె సమీపంలోని కాళ భైరవేశ్వరాలయం, రాయలపేటలోని బసవేశ్వరస్వామి ఆలయం, చెన్నారెడ్డిపల్లె కట్టపై ఉన్న శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి, వీరప్పల్లె సమీపంలోని యోగనందీశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మూలవిరాట్‌లను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని పర్యాటక ప్రాంతమైన కైగల్ దుముకురాళ్ల జలపాతం వద్ద పర్యాటకులు సందడి చేశారు. జలపాతం వద్ద వస్తున్న కొద్దిపాటి నీటిలో పర్యాటకులు ఉత్సాహంగా గడిపారు. డీసీసీబీ మాజీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ నివాసం వద్ద వైఎస్సార్‌సీపీ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటికిటలాడాయి.

వీ.కోటలో..

వి.కోట: మండలవ్యాప్తంగా ఆలయాలన్నీ భక్తులు కిటకిటలాడాయి. ప్రధానంగా కృష్ణమ్మ కొండ గుడికి భక్తులు పోటెత్తారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కృష్ణమ్మ కొండపై వెలసిన శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దర్శనానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి దర్శించుకున్నారు. గతంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు చొరవతో కొండపై తాగునీరు, రోడ్ల సౌకర్యం కల్పించడంతో భక్తుల రాక భారీగా పెరిగిందని ఆలయ అర్చకులు చెప్పారు. మూడు రాష్ట్రాల కూడలిలో పేరొందిన పురాతన ఆలయం ఇది కావడం గమనార్హం. అలాగే, మండలంలోని పర్యాటక ప్రదేశాలకు సందర్శకులు పోటెత్తారు. సందడి చేశారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే, ఎంపీ ప్రత్యేక పూజలు

పులిచెర్ల(కల్లూరు): నూతన ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకుని బుధవారం పులిచెర్ల మండలంలో దేవళంపేటలోని శ్రీకాశీవిశ్వేరస్వామి, లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలకు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి హాజరయ్యారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూల అనంతరం అర్చకులు వీరికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. మండల నుంచి పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు వచ్చి ఎమ్మెల్యే, ఎంపీని కలిశారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, ఎన్ఎస్ రెడ్డి ప్రకాష్, పోకల చంద్ర చంద్రశేఖరరెడ్డి, నిరంజన్‌రెడ్డి, చెంచురెడ్డి, రాఘవరెడ్డి, నాగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: నూతన ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకుని బుధవారం మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పుణ్యక్షేత్రమైన బోయకొండ,అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి ఆలయం, షిర్డీ సాయిబాబా, చౌడేశ్వరిదేవి, రాజనాలబండలోని ఆంజనేయస్వామి, వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి, కరణంవారిపల్లె వద్ద ఉన్న అభయాంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో అర్చకులు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలతో ముస్తాబు చేశారు. ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బోయకొండ వద్ద ఈఓ ఏకాంబరం పర్యవేక్షణలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బీసీ హాస్టల్‌లో విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే, ఎంపీని కలిసిన వారిలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీంబాషా, చెంచురెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, కోటా వెంకటరమణ, విజయశేఖర్, మహబూబ్‌బాషా, అల్లాబక్ష్, రాజాసాహెబ్, సురేంద్రనాయుడు, రవీంద్ర, యుగంధర్ రెడ్డి, సైఫుల్లాఖాన్, అబూబకర్ తదితరులు ఉన్నారు. అలాగే, తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.









పెద్దపంజాణి: కోగిలేరు జలకంఠేశ్వర స్వామి దర్శనానికి వేచివున్న భక్తులు, గంగవరం: భక్తులతో కిటకిటలాడుతున్న కీలపట్ల శ్రీకోనేటిరాయస్వామి ఆలయం, కైగల్ జలపాతం వద్ద పర్యాటకుల సందడి, రొంపిచెర్ల: బీసీ హాస్టల్‌లో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

నూతన సందడి





శాంతిపురం: దండికుప్పం కొండపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు, కుప్పం: తిరుపతి గంగమ్మ దేవాలయంలో భక్తుల రద్దీ

- భక్తులతో ఆలయాలు కిటకిట

కుప్పం: నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలను బుధవారం కుప్పం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా లక్ష్మీపురంలోని వరదరాజుల దేవాలయం, శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవాలయం, పాతపేటలోని సోమేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణాన్ని పచ్చని తోరణాలతో అలంకరించారు. చలువ పందిళ్లు వేశారు. స్వామి వారిని పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ చేశారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.ఇక, తిరుపతి గంగమ్మ దేవాలయంలో ఉదయం నుంచి సాయంకాలం వరకు అమ్మవారి భక్తుడు శేఖర్ అన్నదానం చేశారు.

శాంతిపురంలో..

శాంతిపురం: మండలంలోని దండికుప్పం కొండపల్లె వద్ద ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకం, పూజలు చేశారు. రాళ్లబూదుగూరు కోదండరామ స్వామి ఆలయం, శివాలయం, కెనమాకులపల్లె లక్ష్మీనారాయణస్వామి ఆలయం, తుమ్మిశి శివాలయంలో ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్థానిక ఆలయాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని ఆలయాలను దర్శించుకున్నారు.



గుడుపల్లెలోని మల్లప్పకొండపై మల్లేశ్వరస్వామి

గుడుపల్లెలో..

గుడుపల్లె: మండలంలోని మల్లప్పకొండపై ఉన్న శ్రీ మల్లేశ్వరస్వామి, గుడివంక వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి, గంగాధరేశ్వరస్వామి, కనమనపల్లె శ్రీనివాసస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. మల్లప్పకొండపై ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆంధ్ర కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. కుప్పం నుంచి మల్లప్పకొండకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడిచాయి. .ఆలయాలలో భక్తులకు వక్కలిగ సంఘం అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

పెరిగిన టమాట ధర

- చొరవ చూపిన మార్కెట్ అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

పలమనేరు: పలమనేరు టమాట మార్కెట్‌లో అధికారుల చొరవ కారణంగా ధరలు కాస్త పెరిగాయి. బాక్సు ధర రూ.160 వరకూ పలికింది. ఇక్కడి మార్కెట్‌లో ధరలు వందకు పడిపోవడంపై మంగళవారం సాక్షి దినపత్రికలో ×ధర పతనమై..రైతు వికలమై¤ శీర్షికతో ప్రచురించిన కథనంపై జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ పరమేశ్వర్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక సెక్రటరీ సంజీవకుమార్, సహాయ కార్యదర్శి జ్ఞానాంబ చొరవ తీసుకొని మండీ వ్యాపారులతో మాట్లాడారు. బయటి వ్యాపారులను రప్పించడంతో ధరలు కాస్త పెరిగి బాక్సు రూ.160కి చేరింది. స్థానికంగా టమాటాలు తక్కువగా వస్తున్నాయని, అయితే బయటి ప్రాంతాల నుంచి ఎక్కువ సరుకు మార్కెట్‌కు వస్తుండడంతో ధర తగ్గిందని స్థానిక మార్కెటింగ్ అధికారులు తెలిపారు. ఇకపై బయటి వ్యాపారులను సాధ్యమైనంత ఎక్కువగా పిలిపించి ఇక్కడ ధరలు పెరిగేలా చూస్తామని తెలిపారు.

కనుల పండువగా కల్యాణోత్సవం

గుడుపల్లె: స్థానిక శ్రీదేవి భూదేవి వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, భక్తజనం సందడి నడుమ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు తమ మొక్కుబడులను చెల్లించేందుకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం స్వామి వారిని మంగళ వాయిద్యాలతో గ్రామ వీధులలో ఊరేగించారు. ప్రతి ఇంటా స్వామి వారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు.



వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన జెడ్పీ చైర్మన్



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వీ.కోట: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని వారి స్వగృహంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకులతో కలసి పుష్పగుచ్ఛాన్ని వారికి అందజేశారు.

పెద్దిరెడ్డి, మిథున్‌ను కలిసిన నాయకులు

పుంగనూరు: పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్లు బుధవారం సదుంకు వెళ్లి కలిశారు. అలాగే ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు సైతం కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుంగనూరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పూలత్యాగరాజు, అమ్ము, కిజర్‌ఖాన్, రేష్మా, సాజిదాబేగం, భారతి, మమత, పార్టీ నాయకులు రాజేష్, మహబూబ్‌బాషా, ఇంతియాజ్, రమణ, అఖిల్ తదితరులు కలిశారు.

పెద్దపంజాణి నాయకులు..

పెద్దపంజాణి: పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని మండల నాయకులు కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో జెడ్పీటీసీ సుష్మకీర్తి, పార్టీ మండల కన్వీనర్ కన్వీనర్ బాగా రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, ఎర్రబల్లి శ్రీనివాసులు సునీల్ రెడ్డి, మురళి, శ్రీనివాసులు ఉన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డికి స్వాగతం పలికిన నేతలు

గంగవరం: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని పలమనేరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలశారు. తిరుపతి నుంచి పలమనేరుకు వచ్చిన ఆయన్ను గంగవరం ఫ్లై ఓవర్ వద్ద నియోజకవర్గ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. మిథున్‌రెడ్డిని కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మురళి, బైరెడ్డిపల్లె ఎంపీపీ రెడ్డెప్ప, ఏరియా ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ చెంగారెడ్డి, పలమనేరు రూరల్ కన్వీనర్ బాలాజినాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

గుండుబావిని అభివృద్ధి చేయరా?



పలమనేరులోని గుండుబావి



గుండుబావి ముందు పార్కింగ్ స్థలంలా మారిన దృశ్యం

పలమనేరు: పలమనేరులో గుండుబావి గురించి తెలియనివారంటూ లేరు. పట్టణంలోని మదనపల్లె రోడ్డు పక్కనున్న నేటి గుండుబావి అప్పట్లో ప్రజల దాహార్తిని తీర్చింది. దీనికి ఎంతో చరిత్ర ఉంది. ప్రస్తుత పలమనేరు అప్పట్లో మేజర్ గ్రామంగా ఉండేదట! ఇప్పటిలా బోర్లు, చేతి పంపులు అప్పట్లో లేవు. కేవలం చేద బావులపై ప్రజలు ఆధారపడేవారు. దీనికోసం మొట్టమొదటగా గుండుబావిని అప్పట్లో తవ్వించారని పెద్దలు చెప్పారు. పట్టణంలోని బసవన్నకట్టవీధి, జవిళివీధి, లింగాయతి వీధి, బోయవీధి, బజారువీధుల ప్రజలు ఈ గుండుబావిలో మంచినీటిని తీసుకెళ్లేవారని, ఎంతటి కరువు పరిస్థితులు వచ్చినా ఈ బావిలో నీరు పుష్కలంగా ఉండేదని చెప్పడం చూస్తే అప్పట్లో దీనికెంత ప్రాధాన్యత ఉండేదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

ఏటా గంగజాతరలో అమ్మవారి శిరస్సు పెట్టేది ఇక్కడే..!

పట్టణంలో ఏటా ప్రతిష్టాత్మకంగా జరిగే గంగమ్మ జాతరకు గుండుబావికి విడదీయరాని సంబంధం ఉంది. అమ్మవారి శిరస్సు మెరవణి సందర్భంగా కళలశాన్ని గుండుబావి నీటితో శుభ్రం చేయడం ఆనవాయితీగా వస్తోంది. జాతర సమయంలో మాత్రం గుండుబావి వద్ద మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శుభ్రం చేస్తారు. ఆపై దీని గురించి పెద్దగా పట్టించుకోరు. బావిచుట్టూ ఉన్న ప్రహరీగోడ సైతం దెబ్బతింది. దీన్ని అభివృద్ధి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ముందున్న స్థలంపై కొందరి కన్ను

పట్టణ చరిత్రకు ముడిపడి ఉన్న గుండుబావి ముందున్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టి అక్కడ గదులను పొందాలని కొందరు పావులు కదుపుతున్నట్టు తెలిసింది. గుండుబావి ఉద్యానవనంగా మార్చి మరింత శోభయమానంగా తీర్చిదిద్దడానికి బదులు ఇక్కడ కూడా వ్యాపారాల పేరిట కమర్షియల్ చేయడం సరికాదనే కాదనే అభిప్రాయం పట్టణవాసుల్లో వ్యక్తమవుతోంది.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే గుర్తింపు పొందిన జర్నలిస్టులకు అండగా ఉంటామని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్ 2025 సంవత్సరం నూతన డైరీని కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని పనుల్లో విజయం చేకూరాలని చెప్పారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ నాయుడు, వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయానందరెడ్డిని కలిసి డైరీలు ఆవిష్కరింపచేశారు. ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, చిత్తూరు ప్రెస్‌క్లబ్ కార్యవర్గం పాల్గొంది.